మేడ్చల్, సెప్టెంబర్ 7: సంప్రదాయాలకు అత్యంత విలువినిస్తూ పర్యావరణం పట్ల కూడా బాధ్యతగా మెలగాల్సిన ఆవశ్యకత ప్రతి పౌరుడిపైన ఉందని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతీయ సనాతన సంప్రదాయంలో పండుగలు, వేడుకలకు ఎంతో విశిష్టస్థానం ఉందని వివరించారు. పూర్వ కాలంలో ప్రకృతికి ఎటువంటి హానీ కలగకుండా ఏర్పర్చినవని మారుతున్న సమాజ ధోరణుల వలన అవి కాస్తా పర్యావరణానికి హాని జరిగేలా నిర్వహిస్తున్నరని ఆయన అవేదన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన సామాజిక బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని అభిప్రాయపడ్డారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు యువతపై కూడా చాలా బాధ్యత ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ అనుసంధాన అధికారి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హానీ జరుగకుండా పండుగలు జరుపుకునే అంశమై ప్రజల్లో మరింత అరగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలకులు గోకుల కృష్ణన్ మాట్లాడుతూ ఇంటింటా మట్టి గణపతి ప్రతిమలను వాడాలన్న నిర్ణయాన్ని ఓ ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లిన సుమారు లక్ష 47 వేల మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కృషిని కొనియడారు. బుల్లితెర నటి ఝాన్సీ మాట్లాడుతూ చెరువులు, నదులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పేర్కొన్నారు. మట్టి గణపతులను విరివిగా ప్రజలు వాడేలా చేయాలన్న తమ సంకల్పం ఉత్సాహవంతులైన విద్యార్థుల సహకారంతో నెరవేరిందన్నారు. లీ శ్రేయ ఫౌండేషన్, గ్రీన్ వారియర్స్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహించబడిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో భారత్ టూడే ఛానల్ ముఖ్య సంపాదకులు వల్లీశ్వర్, జెఎన్‌టియు హైదరాబాద్ అధ్యాపకురాలు రాష పరాావరణ నిపుణుల సంఘం సభ్యురాలు డాక్టర్ విజయలక్ష్మి.


REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
BHAARAT
LEE SHREYU'S FOUNDATION
NATIONAL SERVICE SCHEME
MALLA REDDY ENGINEERING COLLEGE
Green Warriors
MREC






TECHNICAL EDUCATION QUALITY
IMPROVEMENT PROGRAMME (TEQIP-II)
EEE Staff Room-II
EEE Staff Room-III
EEE Staff Room-IV
EEE Staff Room-V





## Telanganaku Haritha Haaram 2016 at MREC where about 500 saplings were planted and 300 saplings were distributed to all the faculty of the college



మల్లారెడ్డి యంత్రవిద్య కళాశాలలో...

# కుత్బుల్లాపూర్ మండలంలో జోరుగా హరితహారం

**మన తెలంగాణ/ దుండిగల్ :** ఎంపి మల్లారెడ్డిని సినిమాలోకి పంపి హీరో వేషం వేపిదామా.. హాస్య నటుడుగా పంపిదామా... అంటూ తెలంగాణ రాష్ట్ర ఐటి పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మల్లారెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులను ప్రశ్నించగా హీరోగానే అంటూ విద్యార్థుల నుంచి సమాధానం వచ్చింది. సోమవారం ఆయన రాష్ట్ర మంత్రులు మహేందర్‌రెడ్డి, పద్మారావు పలువురు నేతలతో కలిసి మేడ్చల్ మండల పరిధిలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ హాస్యం చోటు చేసుకుంది. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతి యేటా 46 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా భవిష్యత్ తరాలకు వర్షాలు పడాలంటే పచ్చదనం తప్పకుండా పెంపొందించాలని ఆయన కోరారు. మల్లారెడ్డి కళాశాల యజమాన్యం యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తానన్నారు. ఎంపి మల్లారెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయాలు ఖర్చు అయినా వెచ్చిస్తామని తమ కళాశాలలకు యూనివర్సిటీ పర్మిషన్ కావాలని కోరారు. ముందుకు రాష్ట్ర మంత్రులు మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. మంత్రి కేటీఆర్ వెంట ఖమ్మం ఎంపి పి.శ్రీనివాస్‌రెడ్డి, నగర డిప్యూటి మేయర్ బాబా ఫసియోద్దిన్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, నగర పార్టీ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మైనంపల్లి హన్మంత్‌రావు, కార్పొరేటర్లు రావుల శేషగిరి, కుత్బుల్లాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, బహదూర్‌పల్లి సర్పంచ్ డాబా శ్రీను, అముర ఇంద్రసేనా గుప్త తదితరులు పాల్గొన్నారు.




MALLA REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
హరిత హారం
NATIONAL SERVICE SCHEME


MALLA REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
NATIONAL SERVICE SCHEME

# International yoga day on 21st June at MREC





రులు యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీచైతన్య రెసిడెన్షియల్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఎస్ఎన్‌రెడ్డి యోగాసనాలు వేశారు

**మైసమ్మగూడ (మేడ్చల్):** భారతీయ సంప్రదాయ యోగాను 185 దేశాలలో నిర్వహించడం దేశ ప్రజలంతా గర్వించదగిన విషయమని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా సుధాకర్‌రెడ్డి అన్నారు మండలంలోని మల్లారెడ్డి కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు ఈసందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు అధ్యాపకులచే యోగా సాధన చేపించారు నేడు దేశంలో బహుళ జాతి వ్యాపార సంస్థలు, పరిశ్రమలు తమ ఉద్యోగుల పనితనం పెంచడం కొరకు యోగాను ఉత్తమ సాధనంగా వాడుతున్నారని ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు యోగా నిపుణుడు శ్రీనివాస రాజు అద్వర్యంలో యోగా పై శిక్షణ అందించారు ఈకార్యక్రమంలో అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

**మేడ్చల్, న్యూస్‌టుడే:** మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస్ కల్యాణ మండపంలో భాజపా మండల శాఖ, పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీపీ విజయలక్ష్మి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనాధ్‌రెడ్డి పాల్గొన్నారు మేడ్చల్ మండల విద్యాశాఖ అధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల్లో యోగసాధన చేశారు కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, పీడీ శంకర్‌నాయక్, యోగా నిపుణులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు కండ్లకోయ సన్‌ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో యోగాదినోత్సవం నిర్వహించారు

## మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో...

మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన యోగా నిపుణులు ఆచార్య శ్రీనివాస్ రాజు యోగాసనాలను విద్యార్థులను శిక్షణ ఇచ్చి వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.



మేడ్చల్ : మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో
యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు

# Anti Ragging awareness campaign at MREC






# ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాన్ని పాడు చేసుకోవద్దు

పేట్‌బషీరాబాద్ సీఐ రంగారెడ్డి



మాట్లాడుతున్న సీఐ రంగారెడ్డి

**మేడ్చల్, నమస్తే తెలంగాణ:** ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాన్ని పాడుచేసుకోవద్దని పేట్‌బషీరాబాద్ సీఐ రంగారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వచ్చిన ఉద్దేశాన్ని గుర్తెరిగి నడుచుకోవాలని తెలిపారు. లక్ష్యం ఏర్పర్చుకుని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ర్యాగింగ్ జోలికి వెళ్లి తమ భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశలను నీరు గార్చొద్దని చెప్పారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు కలిసికట్టుగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, పేట్ బషీరాబాద్ ఎస్సై వేంకటేశం, డీన్ ధనుంజయ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ర్యాగింగ్‌కు పాల్పడొద్దు'

**మేడ్చల్ రూరల్ :** విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేట్‌బషీరాబాద్ సీఐ రంగారెడ్డి, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్స్‌పాల్ సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల సోదరభావంతో మెలగాలన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్ రహిత వాతావరణం ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లి తల్లిదండ్రుల కలలను నీరుగార్చవద్దన్నారు. విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీన్ ధనుంజయ్, అనిల్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి

# విద్యార్థులూ.. ర్యాగింగ్‌కు పాల్పడొద్దు



యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐ డీవి రంగారెడ్డి

మేడ్చల్, ఆగస్టు 18: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని రాక్షస క్రీడ ర్యాగింగ్‌కు పాల్పడి ఉజ్వలమైన తమ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని పేట్‌బషీరాబాద్ సిఐ డీవి రంగారెడ్డి సూచించారు. శనివారం మేడ్చల్ మండలంలోని మైసమ్మగూడ గ్రామ పరిధిలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది వికృత చేష్టలకు ప్రేరేపిస్తుందని దీనివల్ల ఎంతో మంది సున్నిత మనస్తత్వం గలవారు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, విద్యార్థులు ర్యాగింగ్ భూతం జోలికి వెళ్లవద్దని హితవుపలికారు. తోటి విద్యార్థులను గౌరవించడంతో పాటు తమ సోదరుల్లా కుటుంబ సభ్యులుగా భావించాలని కోరారు. అన్నీ తెలిసి కూడా రాక్షస క్రీడ ర్యాగింగ్ పాల్పడితే భవిష్యత్తు అంధకారమయంగా మారుతుందని చట్టపరంగా శిక్షలు పడతాయని వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదవుతాయని పాస్‌పోర్టు కూడా జారీ చేయరని, విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కూడా ఎందుకూ పనికి రాకుండా పోతాయని తెలిపారు.

కారాగార శిక్ష కూడా అనుభవించాల్సి వస్తుందని విద్యార్థులు ర్యాగింగ్ అనే భూతాన్ని తరిమి కొట్టి బుద్ధిగా చదువుకుని కన్నవారి కలలను నీరుగార్చకుండా వాటిని సాకారం చేసే దిశగా ముందుకుసాగాలని సిఐ పిలుపునిచ్చారు. ర్యాగింగ్ వల్ల లాభించేది ఏమీ లేదని కేవలం పైశాచిక ఆనందం తప్ప దాని మూలంగా ఎందరి జీవితాలు బలవుతున్నాయో గమనించాలని కోరారు. విద్యార్థులంతా సీనియర్, జూనియర్ అనే భేదభావం లేకుండా అందరూ స్నేహ భావంతో మెలగాలని ఆయన సూచించారు. సత్ప్రవర్తన కలిగి ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు చరమగీతం పాడాలని కోరారు.

ఈ సందర్భంగా ర్యాగింగ్‌కు పాల్పడితే ఎలాంటి శిక్ష ఉంటుంది, వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయి తదితర అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కలిపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ వెంకటేశం, డీన్ ధనుంజయ్, అనిల్‌బాబు, వంశీ ఫ్యాకల్టీ ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# Celebrations of Bathukamma Festival at MREC







మేడ్చల్ మండలం మైసమ్మగూడ పరిధిలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ చామకూర మల్లారెడ్డి సతీమణి కల్పన పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. విద్యార్థినులతో కలిసి ఆమె బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ప్రిన్స్‌పాల్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. -మేడ్చల్



# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



విద్యార్థినులతో కలిసి బతుకమ్మ సంబురాలు

మేడ్చల్, అక్టోబర్ 1: మండలంలోని మైసమ్మ గూడ గ్రామ పరిధిలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ సంబరాలు శనివారం అంబరాన్నంటాయి.

కళాశాలలోని విద్యార్థినులు మహిళా అధ్యాపకులు కుటుంబంలా మారి వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మధ్యలో పేర్చి ఆటపాటలాడుతూ సంబరాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. సంబరాల్లో కళాశాల చైర్మన్, మల్కాజిగిరి ఎంపి చామకూర మల్లారెడ్డి సతీమణి కల్పన ఇతర కుటుంబ సభ్యులు కూడా ఎంతో ఉల్లాసంగా పాలుపంచుకున్నారు. ఆడబిడ్డలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం విశేషమని ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి కొనియాడారు. ఆడబిడ్డలు సంప్రదాయ భరితమైన వస్త్రధారణతో ప్రకృతి ప్రసాదించిన పూలను పేర్చి అమ్మవారికి పూజలు నిర్వహించి తెలంగాణ యాసలో జనపద గేయాలు పాడుతూ అలరించడం గొప్ప అనుభూతినిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన అన్ని పండుగలు వేడుకలను ముందుతరాలు గుర్తుంచుకునేలా జరుపుకోవాలని ఆయన కోరారు.

పండుగలు, వేడుకలు ఆత్మీయతను మరింత పెంచుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో రెండవ రోజు బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. తమతమ వాకిళ్ల వద్ద ప్రత్యేకంగా వేసిన ముగ్గుల్లో బతుకమ్మలను పేర్చి ఆటపాటలాడుతూ ఉత్సాహంగా జరుపుకుని అనంతరం సమీపంలోని చెరువుల్లో వాటిని నిమజ్జనం చేశారు. కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో డీన్ వెంకట్, సమన్వయకర్తలు ధనుంజయ్, సరోజ, వంశీ, ఫ్యాకల్టీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు



బతుకమ్మ ఆడుతున్న ఎంపి మల్లారెడ్డి సతీమణి కల్పన, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు

**మన తెలంగాణ/మేడ్చల్ :**మండలంలోని గుండ్లపోచంపల్లి అనుబంధ గ్రామమైన మైసమ్మగూడ పరిధిలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థుల కేరింతల మధ్య ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత, మల్కాజిగిరి ఎంపి చామకూర మల్లారెడ్డి సతీమణి కల్పన మరియు ఎంపి కుటుంబ సభ్యులు బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆటను ఆడారు. ఈ సందర్భంగా ఎంపి సతీమణి కల్పన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలచిన బతుకమ్మను తెలంగాణ ఆడపడుచులు ఉత్సాహంగా జరుపుకుంటారని నేటి తరం విద్యార్థినులకు కూడా బతుకమ్మ ఆట గొప్పతనాన్ని తెలియజేసేందుకు కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. నేటి విద్యార్థులకు చదువుతో పాటు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలియచేసేందుకు కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, కళాశాల డీన్ వెంకట్, సమన్వయ కర్తలు ధనుంజయ్, సరళ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కీసరగుట్టలో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

# Dr. APJ Kalam birth anniversary celebrations on 15th October at MREC





## మిస్సైల్ మ్యాన్‌కు ఘన నివాళి

అబ్దుల్‌కలాంకు నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లోవిద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు నివాళులర్పించారు. రాజకీయ నాయకులు కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన అందించిన సేవలనుకొనియాడారు.

రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న ఖయ్యూమ్, శ్రీనివాస్ తదితరులు

**ఘట్‌కేసర్ టౌన్‌లో**

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఘట్‌కేసర్ అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూమ్ ఆధ్వర్యంలో కలాం జయంతి వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆస్పత్రి వైద్యాధికారి ప్రసాద్, సార శ్రీనివాస్, బర్ల శివకుమార్‌ముదిరాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాంకు నివాళులు అర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో..**

మేడ్చల్‌రూరల్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న అబ్దుల్‌కలాం విగ్రహానికి ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి నివాళి అర్పించారు.

**లీడ్ ఇండియా పాఠశాలలో..**

కీసర: అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు

# Anti Drug awareness campaign at MREC

## వ్యసనాలపై నాటిక ప్రదర్శన



చెడు వ్యసనాలపై నాటిక ప్రదర్శనలో ఓ దృశ్యం

**మేడ్చల్‌రూరల్:**మండలంలోని మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల శుక్రవారం చెడు అలవాట్లు, వ్యసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేరళకు చెందిన ఐసీపీఎఫ్ అనే సామజిక సేవా సంస్థ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెడు అలవాట్లు, వ్యసనాలపై యువతలో అవగాహన కల్పించేందుకు లఘు నాటికలు ప్రదర్శించారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల వంటి వ్యసనాల వల్ల కలిగే ఇబ్బందులను, అపరిమితమైన మొబైల్ వినియోగం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో లఘునాటికలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత  చెడు అలవాట్ల బారిన పాడి నిర్వీర్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వారు పెడతోవ పట్టకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై, కళాశాలలపై కూడా ఉంటుందని భావించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అనంతరం కళాశాల జాతీయ సేవా పథకం సమన్వయ కర్త శ్రీ బాలాంజిరెడ్డి మాట్లాడుతూ ఐసీపీఎఫ్ కు చెందిన సునీల్ రచన మరియు స్వీయ దర్శకత్వంలో రూపొందించబడిన ఈ లఘు నాటికలు కళాశాల విద్యార్థినీ విద్యార్థులను విశేషంగా ఆకర్షించాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్ వెంకట్, టెకిప్ సమన్వయకర్త రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**Sakshi_10Dec2016**



# National youth day celebrations 12th January at MREC








# వివేకానందుడి జీవితం ఆదర్శప్రాయం



మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వివేకానందుడి జయంతిలో పాల్గొన్న ఎంపి

**మనతెలంగాణ/మేడ్చల్:** వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శప్రాయమని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు మల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద 154వ జయంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు సాధారణ జీవితం-అసాధారణ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద యువతకు ఒక గొప్ప మార్గదర్శకుడని, ఆయన అడుగుజాడల్లో యువత ప్రయణించాలని తెలిపారు. వివేకానందుడి దీక్ష, పట్టుదలను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్య పట్ల శ్రద్ధ, ఆసక్తి ఉండాలన్నారు. సమయాన్ని అర్థవంతంగా ఉపయోగించాలని, మానసిక బలహీనతను వీడాలని సూచించారు. విద్యార్థులు సామాజిక యోధులుగా మారి సమాజంలోని కల్మషాలన్ని తుడిచిపెట్టి సమాజం పట్ల తమ బాధ్యత నిర్వర్తించాలన్నారు. విద్యార్థుల్లో నిద్రాణమై ఉన్న శక్తిని జాగృతం చేసి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కనక రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానందుని అడుగుజాడల్లో నడుద్దాం

**మనతెలంగాణ/కేశంపేట:** ప్రతి ఒక్కరం స్వామి వివేకానందుని అడుగుజాడల్లో నడుద్దామని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో వివేకానందుని విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ రాములు, నాయకులు జగదీశ్వర్‌గౌడ్, లక్ష్మీ నారయణ, ప్రభాకర్‌రెడ్డి, నారయణరెడ్డి, సురేందర్, యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# National youth meet on “Safe water for future” on 22nd March 2017 Hosting at MREC, Supported by MHRD





# ప్రతి నీటిబొట్టు ఒడిసి పట్టాలి : స్నేహలత



కార్యక్రమంలో మాట్లాడుతున్న హైదరాబాద్ మెట్రోవాటర్‌వర్క్స్ సలహాదారు స్నేహలత

**మేడ్చల్, నమస్తే తెలంగాణ :** భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు ప్రతి నీటి బొట్టును సంరక్షించాలని హైదరాబాద్ మెట్రోవాటర్‌వర్క్స్ సలహాదారులు డాక్టర్ స్నేహలత అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మండలం మైసమ్మగూడలోని మల్లా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భవిష్యత్తు తరాలకి రక్షిత మంచినీరు అనే అంశంపై జాతీయ యువజన సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి అవసరం అత్యంత అవసరమని, అందులోను సురక్షితమైన నీరు అత్యంత ఆవశ్యకమని తెలిపారు. భవిష్యత్‌లో నీటి కోసం అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున నేటి తరం నీటిని కాపాడుకోవాలని సూచించారు. ఉన్న నీటిని వృథా చేయకుండా కాపాడుకుంటూ, వర్షం ద్వారా అందుతున్న ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టి రక్షించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బాలాంజిరెడ్డి, కళాశాల అధ్యాపకులు, వివిధ రాష్ట్రాల నుండి యువతీ, యువకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
మేడ్చల్ - మల్కాజ్‌గిరి
Tue, 21 March 2017
epaper.namasthetelangaana.com//c/17680007

# నీటి వనరులు పెంచేందుకు యువత కీలక పాత్ర పోషించాలి

## మెట్రో వాటర్‌వర్క్స్ సలహాదారు స్నేహలత

**మేడ్చల్ రూరల్:** రక్షిత మంచి నీటి వనరులు రోజురోజుకీ తరగిపోతున్న తరుణంలో ఈ సమస్యను ఎదుర్కోవడంతో యువత కీలక పాత్ర పోషించాలని హైద్రాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ సలహాదారు స్నేతలత అన్నారు. మండ లంలోని మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ యువజన సమ్మేళనం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్నేహలత మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు రక్షిత మంచినీరు అనే ఇతివృత్తంతో జాతీయ సేవా పథకం, కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కార్య


మాట్లాడుతున్న స్నేహలత

క్రమం మొదటి సారి హైద్రాబాద్‌లోని మల్లారెడ్డి కళాశాలలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన యువతీ యువకులు రక్షితనీటి వనరుల పరిరక్షణకై తమ ఆలోచనలను కార్యాచరణ ప్రణాళికను సమర్పిస్తారని అందులో ఆచరణాత్మక 10 ప్రణాళికలపై విస్తృతంగా చర్చిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బాలాంజిరెడ్డి, సంతోష్, సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Tue, 21 March 2017
epaper.sakshi.com//c/17679823

# Our student at state level adventure camp held at Warangal












# పాటు సమాజ సేవలో..

## విద్యార్థులు ● రాష్ట్రస్థాయి శిబిరంలో పాల్గొన్న విద్యార్థుల మనోగతం

### 18 రోజులు సైకిల్ యాత్ర చేశా

– నర్సింహారావు, హైదరాబాద్

మాది ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం అయినా ఐదేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ ఉన్నత విద్య అభ్యసిస్తున్నాను. మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నా. కళాశాలలో చేరినప్పుడు ఎన్‌ఎస్ఎస్‌లో చేరా. ప్రధానమంత్రి మోదీ పెద్ద నోట్లు రద్దు చేసి నగదు రహిత లావాదేవీలపై దృష్టి సారించడం నాకు నచ్చింది. 18 రోజులు తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్రల్లో 1500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసి ఊరూరా నగదు రహిత లావాదేవీలపై విస్తృత ప్రచారం చేశా. సాహస కృత్యాల రాష్ట్ర స్థాయి శిబిరానికి నన్ను ఎంపిక చేయడం సంతోషంగా ఉంది. ఐదు రోజుల శిబిరంలో నాలుగు రోజులు గడిచిపోయాయి. గుట్టలు ఎక్కడం, తాళ్ల సాయంతో కిందకు దిగడం, తదితర అంశాల్లో ప్రావీణ్యం సంపాదించా. ఈ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో మనోధైర్యంతో పాటు సమాజిక స్పృహ పెరుగుతుంది.

### ఎన్‌సీసీ చేరి జాతీయ స్థాయికి ఎంపికయ్యా

–శిరిశెట్టి ఐశ్వర్య, హైదరాబాద్

### చదువుతో పాటు..

–ఎడ్ల సృజన, ఎంబీబీఎస్ విద్యార్థిని

మాది కరీంనగర్ జిల్లా

# ACADEMIC YEAR
# 2015-16

# Telanganaku Haritha Haaram 2015 at MREC where about 300 saplings were planted in and around the premises of MREC





## మొక్కలు నాటుదాం.. వాటిని సంరక్షిద్దాం



మొక్కలతో మల్లారెడ్డి కళాశాల విద్యార్థులు

[illegible]

## కళాశాలలో 'హరితహారం'



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

మేడ్చల్ రూరల్ : మండలంలోని మైసమ్మ గూడలో గల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో బుధవారం హరిత హారంలో భాగంగా జాతీయ సేవా పథకం విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, కళాశాల పరిపాలన విభాగం డీన్ సంతోష్, పరిపాలన అధికారి సురేశ్ రెడ్డి, జాతీయ సేవా పథకం సమన్వయకర్త బాలాంజిరెడ్డి పాల్గొన్నారు.

# Blood donation drives contribution with gunnies world record achievements

## మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరం

పాల్గొన్నారు.

శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం శనివా

సంప్రదించగలరని వారు తెలిపారు.

## రక్తదానంతో ప్రాణాన్ని కాపాడుదాం

మేడ్చల్: రక్తదానంతో ఒక ప్రాణాన్ని కాపాడవచ్చునని విద్యార్థులు సమాజం పట్ల తమ వంతు బాధ్యతగా రక్తదానం చేయాలని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపోచంపల్లి అనుబంధ గ్రామమైన మైసమ్మగూడ పరిధిలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సంయుక్త సహకారంతో శనివారం మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల వలన రక్తం యొక్క ఉపయోగం పెరిగిందని అవసరానికి లభ్యతకు మధ్య వ్యత్యాసం బాగా పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తరుచుగా రక్తదానం చేసి తాము సమాజం పట్ల కొంత మేలును చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రక్తదాన విషయంలో అవగాహన కల్పించాలని తెలిపారు.



మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరు ఇలాంటి రక్తదాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రతినిధి ప్రవీణ్ మాట్లాడుతూ సామాజిక సేవలో తమ వంతు పాత్రగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆధ్వర్యంలో వరుసగా 9వ సంవత్సరం దేశంలోని భారీ స్థాయిలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తుందన్నారు.

ఈ కార్యక్రమాల కోసం జాతీయ స్థాయిలో సుమారు 2100 సంస్థలు, కళాశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. 2013 సంవత్సరంలో 709 ప్రదేశాలలో 1115 శిబిరాలను నిర్వహించి 61 వేయి 902 మంది దాతల నుండి రక్తం సేకరించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ వారు కూడా గుర్తించినట్లు తెలిపారు. రక్తదానం చేయడం వలన ఎటువంటి అనర్థాలు ఉండవని ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి శశిధర్ అన్నారు. ఈ సందర్భంగా 165 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవ పథకం సమన్వయ కర్త బాలాంజిరెడ్డి, డీన్ సంతోష్, సందీప్, వెంకట్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# Dr. APJ Kalam birth anniversary celebrations on 15th October at MREC

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**మేడ్చల్ :** భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. కలాంను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకుసాగాలని పలువురు వక్తలు సూచించారు. కార్యక్రమంలో ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**కీసరలో..**

**కీసర :** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండల పరిధిలోని అహ్మద్‌గూడ గ్రామంలోని లీడ్ ఇండియా భారతరత్న పాఠశాలలో పాఠశాల సమన్వయ కర్త సుదర్శన్ ఆచార్య ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముందుగా ఈసీఐఎల్ నుంచి చీర్యాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నానునాయక్, లావణ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, వనిత, సంగీత, ఉపసర్పంచ్‌లు సాయిగౌడ్, రమేష్, నాయకులు శ్రీనివాస్, రాంరెడ్డి, గణేష్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.




మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

Details_ - Microsoft Edge

epaper.sakshi.com/apnews/Medchal/16102015/Details.aspx?id=2953737&boxid=25888928

## ఘనంగా కలాం జయంతి



**చీర్యాలలో కలాం జయంతి**



**ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు**



**శామీర్‌పేట్‌లో కలాం జయంతి**



**మైసమ్మగూడలో...**

కీసర: దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని గురువారం లీడ్ ఇండియా భారతరత్న పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసీఐఎల్ నుంచి అహ్మద్‌గూడ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కలామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. లీడ్ ఇండియా–2020 మొబైల్ అప్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. గ్రామంలో మొక్కలను నాటారు. అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లీడ్ ఇండియా –2020 ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అహ్మద్‌గూడ లీడ్ ఇండియా పాఠశాల చైర్మన్ సుదర్శనాచార్య అన్నారు. కార్యక్రమంలో చీర్యాల సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, ఉపసర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు కురం సంగీత, వార్డుసభ్యులు వెంకటేష్, మల్లారెడ్డి, ధర్మేందర్, బాలమణి, మంజుల, అరుణ్ జ్యోతి, సబిత, సుక్కమ్మ, బాలమ్మ, టీఆర్‌ఎస్ నేతలు శ్రీనివాస్, శివలింగాల శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట్:** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో సర్పంచ్ బత్తులకిశోర్‌యాదవ్ ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గన్నారెడ్డి, అశోక్, శ్రీరాములు, అష్రఫ్‌ఖాన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ రూరల్ :** దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్‌సిటీ సంచాలకులు డాక్టర్ ప్రీతిరెడ్డి, కళాశాల డీన్ సంతోష్, సంచాలకులు వెంకట్‌రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

మండలంలోని కండ్లకోయ గ్రామంలో గల సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. టెక్నికల్ క్యాంపస్‌లో టెక్నో మైండ్స్ 2కె15 పేరుతో ఐదు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

Search the web and Windows

ENG 7:44 AM 10/16/2015

# National youth day celebrations 12th January at MREC

# ఘనంగా వివేకానందుడి జయంతి

**మేడ్చల్ :** స్వామి వివేకానందుని జీవితం నేటి యువతరానికి ఆదర్శంగా నిలవాలని రామక్రిష్ణ మఠం సభ్యుడు బ్రహ్మచారి శ్యామ్ అన్నారు. వివేకానందుని జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని కండ్లకోయ గ్రామంలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన బ్రహ్మచారి శ్యామ్ వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడతూ... వివేకానందుని వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవటంతో పాటు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందన్నారు. వివేకానందుడు చూపిన మార్గంలో నడిచే వారికి సత్ప్రవర్తన అలవరుచుకుని జీవితంలో ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి స్వామి వివేకానందుని జీవితం కోసం అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ పట్టణంలో...

వివేకనందుని జయంతి సందర్భంగా మంగళవారం మేడ్చల్ పట్టణంలోని వివేకానందుని విగ్రహానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానందుని



మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రామక్రిష్ణ మఠం సభ్యుడు బ్రహ్మచారి శ్యామ్



చీర్యాల్‌లో స్వామి వివేకానందుడి జయంతి వేడుకలు

పలువురు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీర్యాల్ సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ రమేష్, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు శ్రీశైలం, ఎంపీటీసీ సంగీత, రాంరెడ్డి, తిరుమల్‌రెడ్డి, బాలేష్, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, రాము, ముత్యం, వెంకటేష్, నాగేష్, జంగయ్య, లక్ష్మణ్, సత్యనారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### 'పర్యావరణం ప్రతి ఒక్కరి బాధ్యత'



కీసర ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న దృశ్యం

కానందుడు భారతజాతిని మేలుకొల్పిన మహనీయుడని, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలలో చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానందుడిదని అన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత మానవ విలువల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో



# యువతకు ఆదర్శం వివేకానందుడు

మేడ్చల్‌లో యువజన దినోత్సవం

గిర్మాపూర్‌లో..

మర్పల్లిగూడలో..

కీసరలో మొక్కలు నాటుతున్న నాయకులు

చీర్యాలలో..

సిరినిటీ పాఠశాలలో వివేకానంద వేషధారణలో చిన్నారులు

## Prakruthi rakshak award to our programme officer



### అంజిరెడ్డికి ప్రకృతి రక్షక్ అవార్డు



మేడ్చల్: మండలంలోని మైసమ్మగూడ ఎంఆర్ ఈసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బాలఅంజిరెడ్డికి ప్రకృతి రక్షక్ అవార్డు లభించింది. ఈమేరకు హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌యూసీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు ప్రవీణ్‌కుమార్, మోహన్‌కుమార్ ఆయనకు అవార్డు ప్రదానం చేశారు. అంజిరెడ్డిని కళాశాల యాజమాన్యం ఈ సంధర్భంగా అభినందించింది.

# TELANGANA'S FIRST WOMEN DEPUTY SPEAKER AT OUR CAMP

## మీడియం కాదు.. జ్ఞానం ముఖ్యం

### అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

**మేడ్చల్ రూరల్:** పిల్లలు జ్ఞానం సంపాదించడం ముఖ్యం కాని ఏ మీడియంలో చదువుతున్నారనేది ముఖ్యం కాదని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపోచంపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ.. ఇంగ్లిష్ మీడియం మోజుతో ప్రభుత్వ పాఠశాలలు నిరాదరణకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ భాషను నేర్చుకున్నా మాతృభాషను కించపర్చరాదన్నారు. కన్నవారిని, పెరిగిన ఊరును, మాతృభాషను మరువకూడదని సూచించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్యకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం గుండ్లపోచంపల్లితో పాటు అనుబంధ గ్రామమైన మైసమ్మగూడను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. కళాశాలల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో మైసమ్మగూడ కాలుష్య కాసారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య శిబిరాల ఏర్పాటు కన్నా ముందు కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, ఎంపీడీఓ శోభ, ఈఓపీఆర్డీ జ్యోతిరెడ్డి, ఎంఈఓ లక్ష్మారెడ్డి, సర్పంచ్ ఈశ్వర్, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు బుచ్చయ్యాచారి, సత్యనారాయణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# SWACH BHARAT CAMPAIGNS BY MREC

## విద్యార్థుల సేవలు వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ



ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం



ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో గ్రామస్థులు

## విద్యార్థుల స్వచ్ఛభారత్

**షాపూర్‌నగర్, న్యూస్‌టుడే:** స్వచ్ఛభారత్ అభియాన్‌ను నిరంతరం కొనసాగించడమే మహాత్ముని కలల్ని సాకారం చేయడంలో ఓ భాగమని పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు నినదించారు. ఆ స్ఫూర్తిని అందుకున్న బహాదూర్‌పల్లి మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ (నేషనల్ స్టూడెంట్ సర్వీస్) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. వారికి ప్రజాప్రతినిధులు, అధ్యాపక సిబ్బంది తోడ్పాటునందించారు. మొదట గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.





కళాశాల ఆవరణ శుభ్రం చేస్తున్న విద్యార్థులు, సిబ్బంది

ఆపై పరిసరాల్లోని చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, సర్పంచి శ్రీనివాస్, అశోక్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహాదూర్‌పల్లిలో 'స్వచ్ఛభారత్'

దుండిగల్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : స్వచ్ఛ భారత్ ద్వారా పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం అందరు బాధ్యతగా భావించాని బహదూర్‌పల్లి సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండలం, బహదూర్‌పల్లిలో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులన్నీ శుభ్రపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌యాదవ్, ఎంపీటీసీ-2 సభ్యులు మైసిగారి వెంకటేశ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం




MINISTRY OF YOUTH AFFAIRS &SPORTS
GOVERNMENT OF INDIA
NATIONAL SERVICE SCHEME
MALLA REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
SPECIAL CAMP PROGRAMME
at
Bahadurpally village
(14-02-2016 to 20-02-2016)

# FREE MEDICAL CAMPS AT ADOPTED VILLAGE



## ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన

వైద్యపరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్

**దుండిగల్, ఫిబ్రవరి 23 :** కుత్బుల్లాపూర్ మండలం బహదూర్‌పల్లి గ్రామంలో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. వారం రోజుల పాటు జరుగనున్న ఈ శిబిరంలో ప్రజలకు అవసరమైన అన్ని వైద్యపరీక్షలను ఉచితంగా నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ కొనియాడారు. సోమవారం 200 మంది గ్రామస్తులు హాజరై వైద్యపరీక్షలు చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సుధాకర్‌రెడ్డి తెలిపారు. మల్లారెడ్డి ఆస్పత్రి సహకారంతో ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.






Calwok
Bailley

# ORGANISATION OF SCIENCE FAIR AT GOVT. SCHOOL OF ADOPTED VILLAGE










MINISTRY OF YOUTH AFFAIRS &SPORTS
GOVERNMENT OF INDIA
NATIONAL SERVICE SCHEME
MALLA REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)

